## పాఠము – 29

# జ్యోతిష్యం గురించి

ఇమాం బుఖారీ (రహ్మతుల్లా అలై) తన సహీ బుఖారీలో హజరత్ ఖతాదా (రజి అల్లాహు అన్హు) వచనములను పొందుపరచెను: "అల్లాహ్ ఈ నక్షత్రములను మూడు కారణముల కొరకు సృష్టించెను." ఆకాశమును అలంకరించుట కొరకు, షైతానులను పారద్రోలుటకు, సముద్రము, భూమిపై దారి తెలుసుకొనుటకు. ఎవరైనా వీటిని మించి వేరే కారణములు భావించిన ఎడల అతను తప్పు దోవ పట్టును, ప్రతి మేలు నుండి తన భాగము కోల్పోవును. అతను తనకు తెలియని జ్ఞానభారాన్ని తనపై మోపుకున్నాడు.

హజరత్ ఖతాదా, సుఫ్యాన్ చంద్రుని చలనము గురించి తెలుసు కొనుట సరికాదనిరి. కాని ఇమాం అహ్మద్ బిన్ హంబల్ ఇస్హాఖ్ (రహ్మతుల్లా అలైహిమా) చంద్రుని ఘట్టములను తెలుసుకొనుటకు సమ్మతించెను. హజరత్ అబూ మూసా అష్అరీ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించెను: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ప్రబోధించెను: మూడు రకాల ప్రజలు స్వర్గమున ప్రవేశింప లేరు.

1. మత్తుపానీయములు సేవించుటకు అలవాటుపడినవారు.
2. బంధుత్వం త్రెంచుకొనువారు.
3. 'జాదు'ని విశ్వసించువారు.

## దీనిలో 4 ప్రకరణములు కలవు

1. నక్షత్రముల సృష్టికి కారణములు తెలుపబడెను.
2. ఈ కారణములు తప్ప వేరే కారణములు భావించుట నిషేధించ బడినది.
3. చంద్రుని చలనములను గురించి తెలుసుకొనుటలో విద్యావంతుల మధ్య విభేదము కలదు.
4. జాదు చెడ్డ పాపమని తెలుసుకొని కూడా దానిని నేర్చుకొనుట నిషేధించ బడినదని తెలియుచున్నది.